***RELEASED FROM***

***CPI(M) state office***

H.No. 27-28-12, CPI(M) State Committee Office

Yamalavari Street, Governor Pet, Vijayawada -2

☎ 0866 - 2577202

E-mail: cpimap@gmail.com

**- వామపక్ష పార్టీలు**

**ప్రచురణార్థం/ ప్రసారార్థం :** **విజయవాడ,**

**తేదీ : 16 అక్టోబరు, 2019.**

## వామపక్ష నేతల అరెస్టుకు ఖండన

కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నేడు విజయవాడలో రాస్తారోకో నిర్వహించిన వామపక్ష నాయకులను అరెస్టులు చేయడాన్ని వామపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి.

ప్రజలపై భారాలు వేస్తూ కార్పొరేట్లకు లాభాలు కల్పిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త పిలుపులో భాగంగా వామపక్షాల ఆధ్వర్యంలో రాష్ట్రమంతటా ఈ రోజు రాస్తారోకోలు, నిరసన కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా నేడు విజయవాడలో బెంజిసర్కిల్ వద్ద వామపక్షాలు రాస్తారోకో నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో సిపిఐ(యం), సిపిఐ రాష్ట్ర కార్యదర్శులు పి.మధు, కె.రామకృష్ణ, సిపిఐ (ఎం.ఎల్) లిబరేషన్ రాష్ట్ర నాయకులు డి.హరనాథ్, సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.ఏ.గఫూర్, వి.ఉమామహేశ్వరరావు, సి.హెచ్.బాబూరావు, రాష్ట్ర నాయకులు కె.స్వరూపరాణి, కె.శ్రీదేవి, సిపిఐ నాయకులు దోనేపూడి శంకర్, లంకా దుర్గారావు, పి.రాణి తదితరులను అరెస్టు చేశారు. ప్రజా ఉద్యమాలపై పోలీసులు నిర్బంధం ప్రయోగించడం మానుకోవాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రజాతంత్రవాదులు, మేధావులు ఈ నిర్బంధ చర్యలను ఖండించాలని, కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేఖ విధానాలను వ్యతిరేకించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

| | | |
|---|---|---|
| **(వై.వెంకటేశ్వరరావు)**<br>సిపిఐ(యం) | **(జి.ఓబులేశు)**<br>సిపిఐ | **(కాటం నాగభూషణం)**<br>యంసిపిఐ(యు) |
| **(బి.బంగార్‌రావ్)**<br>సిపిఐ(యంఎల్) లిబరేషన్ | **(పి.వి.సుందరరామరాజు)**<br>ఫార్వర్డ్‌బ్లాక్ | **(జానకి రాములు)**<br>రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ |